క్లుప్తంగా

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా మంగీలాల్



మహబూబాబాద్ రూరల్: మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మాలోత్ మంగీలాల్ నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు.

మండల అధ్యక్షుడిగా శ్రీను

నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని నల్లగుట్టతండాకు చెందిన గుగులోతు శ్రీనునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు.

రైతులకు పోస్టల్ ఖాతాలు



మహబూబాబాద్ రూరల్: పీఎం కిసాన్ డబ్బులు పొందే రైతులకు శుక్రవారం పోస్టల్ ఖాతాలు తెరిచారు. మానుకోట మండలం పర్వతగిరి గ్రామ రైతులకు ఖాతాలు తెరిచినట్లు ఏఈఓ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అదేవిధంగా పోస్టల్ ఇన్సూరెన్స్ ఆవశ్యకతను రైతులకు వివరించారు.

గడువు పొడిగింపు

మహబూబాబాద్ అర్బన్: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఓపెన్ డిగ్రీ 2024–25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఈనెల 29 వరకు గడువు పొడిగించినట్లు నూకల రాంచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు శుక్రవారం తెలిపారు. ఓపెన్ డిగ్రీ బీకాం, బీఏ, బీఎస్సీతో పాటు పలు కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్, ఐటీఐలో ఉత్తీర్ణత సాధించాలని, ఆధార్, రెండు పాస్‌ఫొటోలు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్‌నంబర్ 91605 38938, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్: జిల్లా కేంద్రం శివారులోని జగ్జీవన్‌రావు, కేటీఆర్ కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ దండోరా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య డిమాండ్ చేశాడు. కమిటీ ఆధ్వర్యంలో కాలనీవాసులు శుక్రవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. కాలనీల్లో సుమారు 400 కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. కాలనీలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కార్యక్రమంలో శ్రీను, రాధా, సుధా, నిర్మల, మోతీలాల్, ఉపేందర్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి రూ.5కోట్లు

కేసముద్రం: కేసముద్రం మండల కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.5కోట్లు ఢిల్లీ రైల్ భవన్ అధికారి ఆమోదం తెలుపుతూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో కేసముద్రం వాసుల చిరకాల వాంఛ నెరవేరనుంది.

కొలువుదీరిన తల్లులు.. భక్తుల మొక్కులు



గూడూరు: చింతగట్టు జాతరలో భక్తుల రద్దీ



బయ్యారం: గద్దెల వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



గూడూరు: గబ్బిలాలమడుగు జాతరలో బోనాలతో మహిళలు



డోర్నకల్: యాటతో మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు



గూడూరు: ఏపూరు సమీప గబ్బిలాలమడుగు జాతరలో భక్తుల రద్దీ

గూడూరు: మండలంలోని దామరవంచ, జగన్నాయకులగూడెం సమీప జాతీయ రహదారి పక్కన చింతలగట్టు వట్టివాగు సమ్మక్క-సారలమ్మ, ఏపూరు సమీప పాకాలవాగు ఒడ్డున గల గబ్బిలాల మడుగు సమ్మక్క-సారలమ్మ జాతరల్లో శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. ఏపూరు సమీప గబ్బిలాల మడుగు సమ్మక్క సారలమ్మ జాతర భక్తులతో కిటకిటలాడింది. శివసత్తుల పూనకాలు, కేరింతలతో జాతర ప్రదేశాలు మారుమోగాయి.

డోర్నకల్: మండలంలోని కస్నాతండా సమపంలోని సమ్మక్క-సారలమ్మ దేవతలను శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు.

బయ్యారం: మండలంలో నందిమేడారంగా కొనసాగుతున్న సమ్మక్క-సారక్క ఆలయం వద్ద శుక్రవారం దేవతల దర్శనానికి భక్తులు బారులుదీరారు. నామాలపాడులోని సమ్మక్క-సారక్క ఆలయంలో గద్దెలపై చేరిన దేవతలతోపాటు గంధంపల్లిలోని ఆలయంలో దేవతలను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దర్శించుకున్నారు.



గూడూరు:చింతలగట్టులో పట్టువస్త్రాలతో మొక్కు చెల్లించుకుంటున్న జెడ్పీటీసీ సుచిత్ర



బయ్యారం: నామాలపాడులో ఎమ్మెల్యే కనకయ్యకు ప్రసాదం అందజేస్తున్న నిర్వాహకులు

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయులకు రావాల్సిన వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో టీపీటీఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్‌ల రూపంలో దాచుకున్న డబ్బులను పొందడానికి ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పరిస్థితులను చక్కదిద్దుతామని హామీ ఇచ్చారన్నారు. వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆవేదనను అర్థం చేసుకుని పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్‌నాయకులు బలాష్టి రమేష్, కోడెం శ్రీనివాస్, పి.రమేష్, కె.వెంకటేశ్వర్లు, జి.సరిరామ్, రఫీక్, చెన్నూరి శ్రీనివాస్, జి.బాలచందర్, గునిగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చుంచు శ్రీశైలం

నేడు, రేపు బొడ్రాయి వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణంలో శని, ఆదివారాల్లో జరుగనున్న బొడ్రాయి మొదటి మొదటి వార్షికోత్సవం సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, డాక్టర్ సీతామహాలక్ష్మీ శుక్రవారం బొడ్రాయి వద్ద గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనరంతరం వార్షికోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజయ్య, ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, బెల్లంకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మరిపెడ రూరల్: డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్‌తోనే డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్‌రెడ్డి అన్నారు. మరిపెడ మండలం లక్ష్మా తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా మంజూరు అయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో గిరిజన తండాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, నాయకులు బానోతు కర్ల, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనిల్, కాలు, మల్సూర్, పెద్ద మల్సూర్, వీరన్న, రంజిత్, వెంకన్న, భావుసింగ్, కిషన్‌రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న రఘువీర్‌రెడ్డి

చెత్త నిల్వకు చోటేది..?

- డంపింగ్ యార్డుకు స్థలం కరువు

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు లేకపోవడంతో చెత్త తరలింపు పెద్ద సమస్యగా మారింది. డోర్నకల్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో బొక్కలకొట్టు ప్రాంతంలో సుమారు 1.5ఎకరాల స్థలంలో చెత్తను నిల్వ చేశారు. ఆ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం పెరగడం, మున్సిపాలిటీగా మారిన తర్వాత డంపింగ్ యార్డులో చెత్తను తొలగించి పట్టణ ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం డంపింగ్ యార్డు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

15వార్డులు..

మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులనుంచి సేకరించిన చెత్తను పట్టణ శివారులోని సమ్మర్ స్టోరేజి కుంట పక్కన నిల్వ చేస్తున్నారు. ప్రతీరోజు 2.8 టన్నుల చెత్తను సేకరించి కుంట వద్ద వేస్తుండడంతో గుట్టలుగా పేరుకుపోయి ఈ ప్రాంతమంతా తీవ్ర దుర్గధం వెదజల్లుతోంది. ఈక్రమంలో కుంటలోని చేపలు చనిపోవడం, సమీపంలోని రైతులు అభ్యంతరం తెలపడంతో మున్సిపాలిటీ సిబ్బందికి కొన్ని నెలలుగా బైపాస్ రోడ్డు పక్కనన పెద్ద చెరువు చివరన చెత్తను డంప్ చేస్తున్నారు. ఈ క్రమంలో వాహనదారులతో పాటు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గ్రామస్తుల అభ్యంతరం

గతంలో అమ్మపాలెం గ్రామ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి చెత్తను తరలిస్తుండగా గ్రామస్తులు అభ్యంతరం తెలపడంతో తొలగించారు. ప్రస్తుతం మున్సిపాలిటీ శివారులో ప్రభుత్వ స్థలం లేకపోవడంతో డంపింగ్ యార్డు ఏర్పాటుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు బైపాస్ రోడ్డు, సమ్మర్ స్టోరేజీ కుంట ప్రాంతాల్లో చెత్త గుట్టలుగా పేరుకుపోతుండడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, పాలకవర్గం చొరవ చూపి డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



డోర్నకల్ మున్సిపల్ కార్యాలయం



సమ్మర్ స్టోరేజీ కుంట వద్ద పేరుకుపోయిన చెత్త

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోగా ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన పట్టణ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం .. కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామ శివారు తండాకు చెందిన గుగులోత్ శంకర్ తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కాలు విరిగి, తలకు తీవ్రగాయమైంది. స్థానికులు 108 అంబులెన్సుకు సమాచారం ఇవ్వడంతో అంబులెన్సు సిబ్బంది ఈఎంటీ దాసరి వెంకన్న, పైలట్ జక్కుల వీరన్న ప్రమాద స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

సంక్షిప్త సమాచారం

గుడుంబా స్థావరాలపై దాడులు



చిన్నగూడూరు: మండల కేంద్రం శివారులోని గుడుంబా స్థావరాలపై చిన్నగూడూరు పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. ఎస్సై జాటోత్ ఝాన్సీ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహులపేట మండలం ఫకీరాతండాకు చెందిన మాలోత్ వెంకన్న మండల కేంద్రం శివారులో గుడుంబా తయారు చేసి విక్రయిస్తుండగా దాడులు చేశామన్నారు. 100లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి, 6లీటర్ల గుడుంబాను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. వెంకన్నపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నాడు.


గూర్ఖా మృతి

డోర్నకల్: డోర్నకల్‌లో ఇరవై ఏళ్లుగా పని చేస్తున్న గూర్ఖా మృతి చెందాడు. వివరాలు.. నేపాల్‌కు చెందిన డంబర్ రాణా(52) ఇరవై ఏళ్లుగా డోర్నకల్‌లో గూర్ఖాగా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా రాణా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధి ఎక్కువ కావడంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చేరాడు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు.

ఘన నివాళి


గార్ల: సీపీఐ సీనియర్ జిల్లా నాయకుడు ముంగి రమేష్ ఆశయ సాధన కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, వైస్ ఎంపీపీ కట్టిబోయిన శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. రమేష్ వర్ధంతి సందర్భంగా మద్దివంచ గ్రామంలో గల ఆయన స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాగం రమేష్, బిక్షమయ్య, జనార్దన్, వెంకన్న, వీరన్న, భీముడు, బిక్షం, సత్యం, రాము పాల్గొన్నారు.

మాలధారుల ఇరుముడి




గార్ల: మండలంలోని గోపాలపురం గ్రామంలో 41రోజులపాటు తిరుపతమ్మ మాలధరించిన మాలాధారుల ఇరుముడి కార్యక్రమం శుక్రవారం తిరుపతమ్మ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. 15 మంది మాలాధారులు తిరుపతమ్మ నామ శరణు ఘోష, భజన సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఎంపీటీసీ రాజకుమారి, నవీన్ పాల్గొన్నారు.

మేడారంలో ఎమ్మెల్యేల మొక్కులు



సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



తల్లికి మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మేడారం మహాజాతరలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు శుక్రవారం మొక్కులు చెల్లించుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికిన అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ తల్లులను దర్శించుకున్నారు.

రైతులపై కాల్పులు జరపడం సరికాదు

నెహ్రూసెంటర్: రైతు మృతికి కారణమైన మోదీ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించక తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు అన్నారు. ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బ్లాక్‌డేగా పాటిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న, సక్రు, రాజు, బాబన్న, తాజ్‌పాషా పాల్గొన్నారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై దాడులను ఖండించాలని బౌగ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

కేసముద్రం: ఢిల్లీలో రైతులపై కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా కాల్పులు జరపడంపై మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మండల అధ్యక్షుడు బట్టు నాగేశ్వరరావు, బండి రాజు, జిలకర బాబు, లింగస్వామి, సాగర్, మధు పాల్గొన్నారు.

నెల్లికుదురు: శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కాల్పులు చేయించడం సరికాదని ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయన్న, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు తొట్టి హరీశ్ శుక్రవారం అన్నారు.

డోర్నకల్: ఢిల్లీ రైతు సమ్మెలో జరిగిన పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన శుభ్‌కరణ్‌సింగ్ మృతికి వ్యతిరేకంగా డోర్నకల్‌లో శుక్రవారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యకమం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం, నాయకులు ఉప్పనపల్లి శ్రీనివాస్, పావని వెంకన్న, జెన్నె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: ఢిల్లీలో ఉద్యమిస్తున్న రైతులపై దాడి చేయటం సిగ్గుచేటని టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్లూరి రవీందర్, ఎనమాల శ్రీనువాస్ తెలిపారు.



నెహ్రూసెంటర్: నిరసన తెలుపుతున్న ఎస్‌కేఎం నాయకులు



కేసముద్రం: నిరసన తెలుపుతున్న నాయకులు

నేటినుంచి బ్రహ్మోత్సవాలు

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని నర్సంపేట రోడ్డులోగల శ్రీమహాగాయత్రి దేవాలయంలో 30వ వార్షికోత్సవ, బ్రహ్మోత్సవ వేడుకలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు వంకోజు జలేంద్రాచార్యులు శక్రవారం తెలిపాడు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం గణపతి పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయన్నాడు. 25వ తేదీ ఆదివారం పంచామృత అభిషేకాలు, లక్ష కుంకుమ పూజ, శ్రీగాయత్రి యాగం, రుద్ర చండీహోమం, సహస్ర దీపాలంకరణ సేవ పూజలు జరుగుతాయని వివరించారు. 26వ తేదీ సోమవారం శ్రీమహాగాయత్రీ దేవి అమ్మవారు, విశ్వబ్రహ్మ భగవానుల కల్యాణోత్సవం ఉం అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆయన కోరాడు.



అమ్మవారు, విశ్వబ్రహ్మ భగవానులు

రైతులపై కేసులు ఎత్తివేయాలి

మహబూబాబాద్ రూరల్: ఆదివాసీ రైతులపై పెట్టిన పోడు భూముల కేసులను ఎత్తివేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య డిమాండ్ చేశారు. మట్టివాడ గ్రామంలోని ఏడుగురు ఆదివాసీ రైతులపై కేసులు నమోదు కాగా వారు శుక్రవారం జిల్లా కోర్టుకు హాజరయ్యారు.